# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం
6.01.2026

డెయిలీ. కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(క.ఆర్)





## రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి

## ఆహ్వానం

8074124190
9618616110







## మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు

Manasani Krishna Reddy

# ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**టిఆర్ టిఎఫ్ డైరీ ను ఆవిష్కరించిన ఆది శ్రీనివాస్**

**వాస్తవం : వేములవాడ**

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ వెల్లడించారు .వేములవాడలోని ఆది శ్రీనివాస్ నివాసంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర డైరీలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఉమ్మడి రాష్ట్రంలో ఏపీటీఎఫ్గా,రాష్ట్ర అవతరణ అనంతరం టీఆర్ టిఎఫ్ గా మొత్తంగా ఉపాధ్యాయ,విద్యారంగ సేవలో 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టిఆర్ టిఎఫ్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ.జిల్లాలోని ఉపాధ్యాయినీఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన, సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని, ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించామని, నియోజకవర్గ కేంద్రాలలో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షమానికి, టిఆర్ టిఎఫ్ సంఘానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వృత్తి పట్ల పునరంకితమై పనిచేయాలని అన్నారు. అదేవిధంగా 10వ తంగతి పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ టిఎఫ్ రాజన్న సిరిసిల్ల అధ్యక్షలు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షలు పోతుగంటి రమేష్, టిఆర్ టిఎఫ్ నాయకులు మహేశుని లక్ష్మనారాయణ, గాజంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, గుగులోతు రమేష్ నాయక్, బూట్ల శ్రీనివాస్, ఇప్పకాయల ప్రకాష్, ల్క లక్ష్మరాజం, తదితరులు పాల్గొన్నారు.

# అక్షర సైనికి విశిష్ట కవి రత్న పురస్కారం

**దేశరక్షణకు ఓ చేత గన్నుబి సాహిత్యానికి ఓ చేత పెన్ను**

**సైనికుడు డాక్టర్ పెరుక రాజు కి పరంపర పురస్కారాలు**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

అక్షర సైనికుడికి ‹విశిష్ట కవి రత్న పురస్కారం"ప్రఖ్యాత జాతీయ కవి, రచయిత, అనువాదకుడు డాక్టర్ పెరుక రాజు కి సాహిత్యం, కథ రచనలో ఆయన చేసిన నిరంతర, విశిష్ట సేవలకు గాను ప్రతిష్ఠాత్మకమైన సంక్రాంతి "విశిష్ట కవి రత్న పురస్కారం" ప్రదానం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పెరుక రాజు దేశభక్తితో దేశ రక్షణకు ఆర్మీలోకి చేరారు.పెరుక రాజు రచనలు, సాహిత్యం, కథలు, అనువాదం, వివిధ రంగాల్లో రాణించి డాక్టరేట్ పట్టా పొందాడు.సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన కలంతో రాజు చేసిన అసాధారణ సాహిత్య కృషికి ఈ గౌరవం లభించింది.నవ భారత కళాక్షత్రం ఆధ్వర్యంలో డాక్టర్ రంజిత్,జె ఎన్ రాజేంద్ర, చైర్మన్ మన ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్, పసునూరి శ్రీనివాస్,సినీ నటులు ఇ సంజీవురాజు,దర్శకులు అభిరామ్, చిట్టి బాబు (జబర్దస్త్ నటులు),నిరూప,నటి సరోజ,స్నేహిత్, విద్యా,సాహితీ ప్రముఖుల సమక్షంలో రాజుకు ఈ పురస్కారం ప్రదానం హైదరాబాద్‌లోని ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్‌లో చేశారు.సంక్రాంతి సంబరాల సందర్భంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యువత, విద్యార్థులు, సాహితీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రాజు సాహిత్య ప్రస్థానానికి తమ మద్దతును తెలియజేశారు. భరతమాత గర్వించేలా తెలంగాణ ముద్దుబిడ్డ డాక్టర్




పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖ భారత ఆర్మీ విభాగంలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్గా విధులు నిర్వర్తిస్తున్నారు.జాతీయ కవిగా, రచయితగా, అనువాదకుడిగా డాక్టర్ పెరుక రాజు అనేక భారతీయ భాషల మధ్య భావాలను, సంస్కృతులను సమన్వయం చేస్తూ విశేష గుర్తింపు పొందారు. వివిధ భారతీయ భాషల నుంచి ఎంపిక చేసిన కథల అనువాద సంపుటి "సాగు" త్వరలో విడుదల కానుండగా, సాహిత్య వర్గాల్లో దీనిపై విస్తృత ఆసక్తి నెలకొంది.సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ డాక్టర్ రాజు ముందున్నారు.తన స్వగ్రామంతో పాటు జిల్లావ్యాప్తంగా పేద, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో "మై గిఫ్టు అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి సేవలందిస్తున్నారు. "ప్రోత్సహించడమే నిజమైన బహుమతి" అనేది రాజు జీవన తత్వం.ఇంతకుముందు కూడా డాక్టర్ పెరుక రాజు స్వర్ణ కంకణం, నంది అవార్డు, జాతీయ ఉత్తమ కవితా పురస్కారం వంటి అనేక ప్రతిష్ఠాత్మక గౌరవలను అందుకుని, జాతీయ స్థాయిలో ప్రముఖ సాహిత్య స్వరంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు.

## మానవత్వం చాటుకున్న ముస్త్యాల యువత

## మానవసేవే మాధవసేవా



**వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి**

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఇటీవల చనిపోయిన గోసిక సురేష్ కుటుంబాన్ని ముస్త్యాల గ్రామ యువత పరామర్శించి వారికి ఆర్థిక సహాయం కింద 35వేల రూపాయలను అందజేశారు. ఆలా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని సంకల్పంతో నేనున్నానని ముందుకొచ్చిన యువ డైనమిక్ లీడర్ కొమిరినేని మనోహర్ రావు తను ముస్త్యాల చేయూత అనే ఒక గ్రూపు తయారు చేసి గ్రూప్ సభ్యులందరి సహకారంతో మా వంతుగా బాధిత కుటుంబానికి 35వేల రూపాయలు అందజేశామని ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ముస్త్యాల గ్రామ చేయూత గ్రూప్ సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జంబోజ రాజేందర్,బెల్లంకొండ కనకయ్య,సిద్ధ శేఖర్,సుందిళ్ళ కృష్ణ,బెల్లంకొండ ప్రసాద్,బొంతల శ్రావణ్, జక్కుల రక్షత్,కాల్వల సాయి,ఉదురుకోట కుమార్, గుర్రం మహేష్,మెరుగు మల్లేష్,బుపెల్లి ప్రేమ్,కోమిరినేని సాయి,ఎల్లోల మల్లేష్,జనగాం అనిల్ రమేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి.**

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీక్షత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఇండ్ల కొమురయ్య ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తుమ్మల సుధాకర్ రెడ్డి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 204 లో 20 గుంటల విస్తీర్ణ భూమి ఇతరులకు పేరు మీద ఉందని దానిని తన పేరు కు నమోదు చేయాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ఇందారపు శంకరమ్మ డిసెంబర్ 20, 2025 న ఇల్లు కాలిపోయిందని,తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపి డిఓ మంథని కు రాస్తూ వెంటనే పరిశీలించి చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు.రామగుండం మండలం అడ్డగుంటపల్లి గ్రామానికి చెందిన ఉమ్మగాని సమ్మయ్య తన పేరు మీద ఉన్న గుంట భూమి కోసం తన కుమారుడు భౌతిక దాడి చేస్తున్నాడని,తనను రక్షంచాలని కోరుతూ దరఖాస్తు చే సుకోగా ఆర్డీవో పెద్దపల్లి రాస్తూ వృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,పాల్గొన్నారు.



# జనవరి 7న ఉపాధి కోర్సులపై అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోగలరు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి. నిరుద్యోగ యువతీ,యువకులకు ఉచితంగా నైపుణ్య శిక్షణతో పాటు 100% జాబ్ గ్యారంటీ తో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం,ఎల్.ఎస్.సి అండ్ రెడింగటన్ ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా సర్టిఫికేషన్‌తో ఉపాధి కోర్సులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి,ఇంటర్ పాసైన అభ్యర్థులకు రియల్ టైం ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ అనే 38 రోజుల వ్యవధి గల కోర్సు,ఇంటర్ ఉత్తీర్ణత తో ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు 53 రోజుల విభక్తి గల సప్లై అసోసియేట్ కోర్సు ఉచితంగా అందించడం జరుగుతుందని,కోర్స్ తో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం,పరిశ్రమల పరిశీలన,స్కిల్ ఇండియా సర్టిఫికేట్,100% జాబ్ గ్యారెంటీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 19 నుంచి 28 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ,యువకులు వార్షిక ఆదాయం మూడు లక్షలలోపు ఉన్న వారందరూ ఉచిత శిక్షణ కోర్సు కు హాజరు కావచ్చని,ఈ కోర్సుల పట్ల అవగాహన కార్యక్రమం జనవరి 7న సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహి



స్తున్నామని,జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా దామోదర్ శర్మ జయంతి వేడుకలు



వాస్తవం : ఇల్లంతకుంట

శ్రీశ్రీ ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పురోహితుడు కీర్తిశేషుడు మూగు దామోదర శర్మ 75వ జయంతిని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. తన కుమారుడు ఉపసర్పంచ్ ముగురాజ శర్మ నేతృత్వంలో ఇల్లంతకుంట గాంధీ సమీపంలో ఉచిత శుద్ధ జల ప్లాంట్ ప్రారంభించారు. అదేవిధంగా ఎల్లమ్మ ఆలయంలో గ్రామస్తులకు మండల ప్రజలకు అన్నదాన ప్రసాదన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు,వార్డు సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి,ఒగ్గు నరసయ్య యాదవ్, తో పాటుగా మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.


## సనుగుల పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహూకరణ

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ ఉపసర్పంచ్,వార్డు సభ్యుల పాలక వర్గాన్ని సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నాతరి నాగమణి కి అవార్డు వచ్చిన సందర్భంగా నాగమణి భర్త కొంకటి రవి యూత్ ఆక్షన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సంఘం ద్వారా స్పీకర్స్ అండ్ సౌండ్ సిస్టమ్ ను పాఠశాలకు బహుమతిగా సర్పంచ్ బొడిగె లావణ్య- అనిల్, ఉపసర్పంచ్ శెనిగరపు స్వామి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో అందించారుఅనంతరం కార్యవర్గ సభ్యులకు పాఠశాల ప్రధా



నోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మొకినే పల్లి స్వామి,బొల్లిపెల్లి మధు,మోదిన్,ఎగోళం గణేష్,పద్మ మల్లారెడ్డి, సారవ్వ,రామిని సాయిక్రిష్ణ,బూర్ల రెడ్డి,యాస నవ్య, జవ్వాజి నాగరాజు,చిరంజీవి,ఎగోళం శ్రీనివాస్, ఉపాధ్యాయు లు శ్రీనివాస్, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.




## చివరి ఆయకట్టు వరకు

# సాగునీరు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

యూరియా సరఫరా పట్ల రైతులలో ఏ.ఈ.ఓ లు భరోసా కల్పించాలి

యూరియా సరఫరా,యాసంగి కు సాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా సరఫరా,యాసంగి కు సాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఏప్రిల్ 8,2026 వరకు 7 తడులలో యాసంగి పంటకు ఎస్సారెస్పీ నుంచి సాగునీరు విడుదల అవుతుందని,7 రోజుల పాటు జగిత్యాల జిల్లాకు,8 రోజుల పాటు పెద్దపెల్లి జిల్లాకు సాగు నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నీరు అందుబాటులో ఉందని,నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా చూడాలని,ఇతర జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, ఎక్కడ నీటి వృధా ఉండడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆఖరి తడులలో సాగునీటి ఇబ్బందులు రాకుండా ముందుగానే ప్రణాళిక బద్ధంగా పని చేయాలని,సాగు నీటి విడుదల గురించి రైతులకు ఎప్పటి కప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సమాచారం అందించాలన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సాగునీటికి ఎక్కడ రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డీ-83,డీ-86 కాలువలలో ఎక్కడైనా అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సాగునీటి కాలువల నుంచి నీటి డైవర్షన్ చేయడానికి వీలు లేదని,ఎటువంటి ఒత్తిడి వచ్చిన సాగు నీరు సరిగ్గా వెళ్ళేలా చూడాలని అన్నా రు. ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, స్టాక్ లో ఎటువంటి కొరత లేనందున రైతులం దరికీ యూరియా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 10 రోజులకు మించి అవసరమైన స్టాక్ అందుబాటులో ఉందని,రైతులు ఎవ రు ఆందోళన చెందకుండా వారిలో భరోసా కల్పిం చాలని కలెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదే శించారు. ప్రతి వ్యవసాయ సహకార సంఘం,ప్రైవేట్ డీలర్ వద్ద ఉన్న యూరియా స్టాక్ వివరాలు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని,యూరియా స్టాక్ ఎక్కడ అందుబాటులో ఉంది అనే అంశం రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. రైతులతో వ్యవసాయ అధి కారులు నేరుగా సంప్రదింపులు జరపాలని,ప్రస్తుత స్థితి గతులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అపోహలను తొ లగించాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో ఎక్కడ కూడా పోలీసుల అవసరం రాకుండా యూరియా పం పిణీ చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి శ్రీనివాస్,నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ కే.శ్రీనివాస్ సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# ప్రజావాణితో ప్రజాసమస్యల పరిష్కారం

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**129 దరఖాస్తులు స్వీకరం**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రజావాణితో ప్రజా సమస్యల పరిష్కారం లభిస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా,జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి,వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొత్తం 129 దరఖాస్తులు రాగా,ఆయా శాఖల అధికారులకు పంపారు.రెవెన్యూ శాఖకు 54,జిల్లా పంచాయతీ అధికారి 18,గృహ నిర్మాణ శాఖకు 11,జిల్లా విద్యాధికారికి 9,ఉపాధి కల్పన అధికారికి 6,డీఆర్ డీఓ 5,జిల్లా సంక్షమ శాఖ 4,ఎండీ సెస్,మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, నీటి పారుదల శాఖ 2,మత్స్య శాఖ,భూగర్భ జలాల శాఖ, పరిశ్రమల శాఖ, ఎస్పీ ఆఫీసు,జిల్లా వైద్యాధికారి,మైనార్టీ సంక్షమ శాఖ, ఎక్సైజ్ శాఖ,జిల్లా రిజిస్టార్,శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున దరఖాస్తులు స్వీకరించారు.వైద్య భవనాలకు స్థలాలు గుర్తించాలి జిల్లాలోని ఆయా మండలాల్లో నూతన వైద్య భవనాల నిర్మాణాలకు స్థలాలు గుర్తించాలని రెవెన్యూ శాఖ అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పశు వైద్యశాలల్లో అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణాలు మొదలు పెట్టి నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో గీజర్స్, ఇతర పరికరాలపై ఆరా తీశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలుజిల్లాలోని ఎస్సీ వెల్ఫేర్ విద్యా సంస్థల విద్యార్థులు చేతి రాతతో తీర్చిదిద్దిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయా శాఖల జిల్లా అధికారులకు అందజేశారు. ఈ ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల,వేములవాడ ఆర్ డి ఓ లు వెంకటేశ్వర్లు, రాధా భాయ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత,పాల్గొన్నారు.





# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వాస్తవం : వర్ధన్నపేట**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల ఇల్లంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2001-02 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 100 మంది విద్యార్థులు 25 ఏండ్ల తరువాత (సిల్వర్ జూబ్లీ)అదే పాఠశాలలో ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఆప్యాయంగా పలుకరించుకున్నారు.పాతికేళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.అటహాసంగా జరిగింది..తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను పూర్వ విద్యార్థులను కలుసుకునీ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారు.. హెచ్ఎం జైపాల్ రెడ్డి , ఉపాధ్యాయులు ప్రకాష్ రావు, సుధాకర్, శ్రీనివాస చారి, నరసింహాస్వామి, మల్లయ్య, దయాకర్, శ్రీనివాస చార్యులు, రాజేంద్రప్రసాద్, ప్రైమరీ స్కూల్ షరా టీచర్, మాట్లాడుతూ... తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను గుర్తించుకుని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆహ్వానించడం సంతోషంగా






ఉందన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు.అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు శంకపల్లి కనకాచారి, మునుకుంట్ల సంతోష్,బోయిన కుమారస్వామి,బోడిద అజిత్ కుమార్,కొండేటి భాస్కర్,నాంపల్లి హేమలత స్రవంతి, నల్ల స్వప్న,జోగుల కుమారస్వామి పాల్గొన్నారు..

# కూరగాయల సంత మార్పు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేటలో ప్రతి సోమవారం నిర్వహించే లోకల్ కూరగాయల సంతను ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా నూతనంగా ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు రోడ్డుపై జరుగుతున్న సంత కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్న నేపథ్యం లో, నూతన సర్పంచ్ ఎనగందుల నరసింహులు చొరవతో సంతను ఎద్దుల అంగడి ఖాళీ ప్రదేశానికి మార్చారు.సోమవారం ఉదయం 9 గంటలకు కొబ్బరి కాయ కొట్టి అధికారికంగా సంతను ప్రారంభించారు. ఈ మార్పుకు కూరగాయల వ్యాపారస్తులు పూర్తిగా సానుకూలంగా స్పందించి, కొత్త ప్రదేశంలో తమ దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంతను నిర్వహించేందు కు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వ్యాపారస్తులు కోరారు. ముఖ్యంగా మూడు చోట్ల తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏదేమైనా, కూరగాయల సంతను ఎద్దుల అంగడికి మార్చినందుకు పాలకవర్గానికి మరియు సర్పంచ్‌కు వ్యాపారస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయంతో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు, ప్రజలకు సౌకర్యవంతంగా సంత నిర్వహణ జరుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం

# అగ్రవర్ణ పేదలకు సంక్షమ పథకాలు అందజేయాలి

**జనాభా ప్రాతిపధికన రిజర్వేషన్లు కల్పించాలి**

**ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారిలో అలసత్వం వద్దు**

**ప్రజావాణిలో కలెక్టర్‌కు ఓసి జేఏసీ నాయకుల వినతి**

**జగిత్యాల : వాస్తవం ప్రతినిధి**

అగ్ర వర్ణాలోని పేదలకు ప్రభుత్వ సంక్షమ పథకాలు వర్తింపజేయాలనీ ఓసి జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ఓ.సి.జెఏసీ నాయకులు ఓ.సి వర్గాలకు సంబంధించిన పలు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.ఈనెల 11 న వరంగల్‌లో నిర్వహించనున్న ఓసి ల సింహా గర్జన సభను విజయవంతం చేయాలనీ కోరుతూ జగిత్యాల వైశ్య భవన్ లో ఓసి నాయకుల సన్నాహాక సమావేశం నిర్వహించి అనంతరం నాయకులు కలెక్టరేట్ కు వెళ్లి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఓసి జేఏసీ నాయకులు ఎన్నం కిషన్ రెడ్డి,అయిల్నేని సాగర్ రావు, మహంకాళి రాజన్న, సిరిసిల్ల రాజేందర్ శర్మలు మాట్లాడుతూరాష్ట్ర ,జాతీయ స్థాయిలో ఓ.సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఓ.సి కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు.ఓ.సి వర్గాలకు జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా జనరల్ స్థానాల్లో ఓసి అభ్యర్థులే పోటీచేసేలా రాజ్యాంగ సవరణ చేయాలనీ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఓసిల్లోని ప్రతి విద్యార్థికి విద్య, ఉద్యోగాల్లో సహాయం పడేలా ఉండాలన్నారు.ఓ.సి




వర్గాలకు చెందిన 10 శాతం ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ల జారిలో జగిత్యాల జిల్లాలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని, నిబంధనల మేరకు వెంటనే జారీ చేయాలనీ కలెక్టర్ ను కోరారు.సమావేశంలో నాయకులు దేవరాశెట్టి జనార్ధన్,మోతే ఉమాపతి శర్మ, ప్రసాద్ రావు, బండ పెల్లి చంద్రశేఖర్, రేణికుంట శ్రీనివాస్, అన్నపల్లి కాశినాథం, అయిల్నేని స్వప్న, వెంకటేశ్వర్ రావు, సిరిసిల్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలి

**అసెంబ్లీలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వాస్తవం : వేములవాడ**

దక్షిణ కాశీగా పేరుగాంచిన సుప్రసిద్ధ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పర్యాటక రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనస భ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శాసనసభలో టూరిజం శాఖపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆది శ్రీనివాస్ సోమ వారం వేములవాడలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవా డ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.150 కోట్ల నిధులు వెచ్చిస్తూ విస్తరణ పనులు ఊపందుకున్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి,ఉమ్మడి జిల్లా మంత్రులు సహకారం ఎంతో కీల కమని పేర్కొన్నారు.ప్రతి శుక్ర,శని,ఆదివారాలతో పాటు సోమవారం రోజున కూడా వేములవాడకు 50 వేల నుంచి లక్ష వరకు భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చేందుకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక నిధులు మం జూరు చేయాలని కోరారు.భక్తుల సంఖ్య నిరంతరం పె రుగుతున్న నేపథ్యంలో, ఆలయాభివృద్ధితో పాటు పర్యా టక సౌకర్యాల కల్పన కూడా అత్యవసరమని స్పష్టం చేసిన ఆది శ్రీనివాస్, టూరిజం శాఖ వెంటనే నివేది కలు తెప్పించి నిధులు మంజూరు చేయాలని సభ ద్వా రా కోరారు.సంబధిత విషయాలపై మంత్రి జూపల్లి కృ ష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృ త్వంలో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు శరవేగం గా



జరుగుతున్నాయన్నారు..ఆది శ్రీనివాస్ అడిగిన విష యాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు.

# ప్రణాళిక ప్రకారం సాగునీటిని విడుదల చేయాలి



**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**నీటి పారుదల,రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆయా సాగు నీటి ప్రాజెక్టుల నుంచి రబీ సీజన్ లో పంటల సాగు కోసం ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సాగు నీటి ప్రాజెక్టుల, నీటి మట్టాలు తదితర అంశాల పై నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగువ మానేరు, మిడ్ మానేరు ప్రాజెక్టులు, మల్కపేట, అన్నపూర్ణ రిజ ర్వాయర్ లలో ప్రస్తుత నీటి మట్టం వివరాలపై ఆరా తీశారు. మల్కపేట రిజర్వాయర్, ఎగువ మానేరులో 1.8 టీ ఎంసీలు, అన్నపూర్ణ రిజర్వాయర్ లో 3.30 టీఎం సీలు, మిడ్ మానేరు ప్రాజెక్ట్ లో 26.65 టీఎం సీల నీరు నిలువ ఉందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి నీటి పారుదల శాఖ అధికారులు తీసుకువెళ్ళారు.ఈ సందర్భ ంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడు తూ..... జిల్లాలో రబీలో పంటల సాగుకు అనుగుణంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్ ల నుంచి నీటిని పక్కా ప్రణా ళిక ప్రకారం విడుదల చేయాలని సూచించారు.ఈ స మావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్ డిఓలు వెంకటే శ్వర్లు, రాధా బాయి, నీటి పారుదల శాఖ అధికారులు కిశోర్ కుమార్, జగన్, సంత్ ప్రకాశ్, కలెక్టరేట్ పర్యవే క్షకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఉప్పాల వెంకటేష్ ఆర్థిక భరోసా



**వాస్తవం : మాడుగుల**

రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బొడ్డు చంద్రయ్య అకాల మరణం కారణంగా మృతి చెందాడు విషయం స్థానిక నాయకు లు ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వాయి స్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబ సభ్యు లకు తన వంతు సహాయంగా ఉప్పల వెంకటేష్ 300 0 రూపాయలు కోరుకోరు అంజమ్మ ద్వారా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరుకోరు తిరుపత య్య, వార్డు సభ్యులు పులికంటి కొములయ్య నాయకు లు జెల్ల చంద్రయ్య, జెల్ల యాదయ్య,పగిడిపాల మహే ష్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఎస్ రావు స్మారక స్పోర్ట్స్ నిర్వహణ

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

శ్రీ చైతన్య పాఠశాలలో హైదరాబాదులోని కొంపల్లి జోన్ 2 లో శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-4 మరియు 5 వ శాఖల్లో అంగరంగ వైభవంగా 2025-26 విద్యా సం వత్సరానికి సంబంధించి బిఎస్ రావు స్మారక జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహణ. సోమవారం రోజున జరిగిన బి.ఎస్.రావు గారి మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ కి కొంపల్లి జోన్-2 ఏజిఎం కే శ్రీనివాసరావు, కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్,డాక్టర్ ఎం.సింహాచల ం(సీనియర్ సైంటిస్ట్)ఎం. శివశంకర్ (ఇస్రో సైంటిస్ట్), ఆల్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ రా జశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని బిఎస్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు.కొంపల్లి జోన్-2 ఏజిఎం కే శ్రీనివాసరావు మాట్లాడుతూ,విద్యార్థులకు శారీరక, మానసిక అభివృద్ధికి వ్యాయామం ఒక ముఖ్య సాధనం అని,ఆరోగ్యకరమైన విద్యార్థులు-ఆరోగ్యకరమైన దే శం అని,, విద్యార్థుల జీవితాలలో చదువుతోపాటు ఏకాగ్రతను పెంచే క్రీడలు ద్వారా శారీరక దృఢత్వంతో




పాటు మానసిక ఉల్లాసం జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆటలతో ఆనందం-చదువుతో ఉజ్వల భవిష్యత్తు అని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృ త్య ప్రదర్శన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కొంపల్లి-2 జోన్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల oదరికీ ఆట పోటీలు నిర్వహించడం జరిగింది. క్రీ డల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చే శారు. ఈ ఆట పోటీల సంబరాలకు కొంపల్లి -2 జోన్ అకడమిక్ కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్, డీన్లు, ఓరియంటే షన్ ఇన్చార్జిలు, జోనల్ పిఈటి హేమంత్, జోనల్ పిఈటిలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని క్రీడావేడుకలను ఆనం దించారు.

## హెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదు అవగాహన కార్యక్రమం

**మాడుగులపల్లి ఎస్ఐ ఎస్ కృష్ణయ్య**





**వాస్తవం : మాడుగులపల్లి**

మండల పరిధిలోని కుక్కడం,ఆగా మోత్కూర్, మాడు గులపల్లి గ్రామాలలోని పెట్రోల్ బంకు మేనేజర్లకు మ రియు సూపర్వైజర్లకు అధికారుల ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన 2026 సందర్భం గా హెల్మెట్ లేనిది బైకు వాహనదారులకు పెట్రోల్ బంకులలో పెట్రోల్ పోయవద్దనిమాడుగులపల్లి ఎస్సై ఎస్ కృష్ణయ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్య క్రమంలో విపిఓలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్..

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్వరలో జర గబోయే పురపాలక సంఘం 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో జాతీ య,రాష్ట్ర,గుర్తింపు పొందిన రాజకీయ నాయకులతో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల వార్డుల వారీగా ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పైన, పోలింగ్ స్టేషన్ల పైన వారి అభిప్రాయాలను స్వీకరించ డం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ దాదాపుగా అన్ని వార్డుల పోలీస్ స్టేషన్లు ఇదివరకు ఉన్న స్థానాల్లోనే నిర్వహించడం జరుగుతుంద ని ఎక్కువ ఓటర్లు వచ్చిన 11వ వార్డులో అదనంగా ఒ క పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అ లాగే ఓటర్లకు అనుగుణంగా 5వ పోలీగ్ స్టేషన్ ఇం డియన్ మిషన్ సెకండరీ స్కూల్,14 వ వార్డు పోలింగ్ స్టేషన్ తెలుగువాడ ప్రభుత్వ పాఠశాలకు మార్చడం జరిగిందని మేము మున్సిపల్ పరిధిలో 36 వార్డుల వారీగా మ్యాపింగ్ చేసిన 43,845 ఓటర్లకు గాను 54 అభ్యంతరాలు రావడం జరిగిందని వాటిని కూడ పరి శీలించడం జరుగుతుందని అలాగే 43,845 ఓటర్లలో 100 నుండి 200 ఓటర్ల వరకు వార్డుల వారీగా పొర పాట్లు ఉన్నాయని మా దృష్టికి రావడం జరిగిందని వా టిని కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాజకీయ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిప ల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,టౌన్ ప్లానింగ్ అధికారు లు నరేష్,వినయ్,కిరణ్,మున్సిపల్ సిబ్బందిపాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో అన్నదాన కార్యక్రమం

**ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**



పెద్దపల్లి జిల్లా కోర్టులో అన్నదాన కార్యక్రమం ప్రారం భించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచా ల. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ తరఫున కోర్టుకు వచ్చే కక్ష దారుల కోసం ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కోర్టుకు వచ్చే కక్షదారులకు ఒక్కపూట అయినా భోజనం పెట్టాలని ఉద్దేశంతో పని దినాలలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నరు. ఈ అన్నదానా ని కి చాలామంది సహాయక సహకారాలు అందజేయా లని,క్యాటరింగ్ ద్వారా 6000 కట్టి ఒక 100 మందికి భోజనం పెట్టించడం జరుగుతుంది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన వచ్చు అని, ప్రతి సోమవారం అన్నదాన ఉంటుందని దాతలు ఎవరైనా ఉంటే పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూ ర్తి .స్వప్న రాణి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజుల, న్యాయవాదులు, కక్షదారులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న

# కాంట్రాక్ట్ కార్మికుని ఐటిసి ఆదుకోవాలి

**సారపాక 14వ వార్డు మెంబర్ కొమరం సావిత్రి**

**భద్రాద్రి కొత్త గూడెం : వాస్తవం**

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపాడు మండలం జ నవరి 4: దురదృష్టవశాత్తు ఐటిసి పిఎస్పీడీ పేపర్ పరి శ్రమలో వన్ ఎ రివైండింగ్లో చేయిపడి గాయపడి చికి త్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుని కుటుంబాన్ని ఐటి సి యజమానం ఆదుకోవాలని సారపాక మేజర్ గ్రామ పంచాయతీ 14వ వార్డు మెంబర్ కొమరం సావిత్రి కో రారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్ర మలో పనిచేస్తున్నప్పుడు సేఫ్టీ అత్యంత ముఖ్యమైనదిగా చూడా లని దానికోసం ఉన్నత అధికారుల పర్యవేక్షణ నిరంత రాయంగా చేయడం ద్వారా ఇటువంటి ప్రమా దాలు జరగవు అని అన్నారు. రోజురోజుకి టెక్నాలజీ పెరుగు తూ అభివృద్ధి చెందుతున్న తరుణంలో కూడా కార్మికు లకు సేఫ్టీ పరికరాలు అందుబాటులోకి తీసుకు రాక పో వడం వల్లనే ఇటువంటి ప్రమాదాలు జరుగుతు న్నాయ ని ఆరోపించారు. పర్మినెంట్ ఉద్యోగులతో చేయించాల్సి న పని నీ కాంట్రాక్ట్ కార్మికుల చేత వెట్టి చాకిరి చేపిస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నార ని అన్నారు. పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీ చేయడ మే కాకుండా వారి ప్రాణాలను ఫణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కనీసం పనికి తగ్గ వేతనం ఇ వ్వకుండా పని భారాన్ని పెంచడం ఎంత వరకు సమ ంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైన రాబోయే కాలంలో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కాంట్రాక్టు కార్మి కుల ప్రాణాలను కాపాడటం కోసం అధునాతన సేఫ్టీ పరికరాలు ఉపయోగించాలని మరియు రెగ్యులర్ ఉద్యో గంతో పాటు సమాన పనికి సమాన వేతనాలు అందించ చడానికి యజమాన్యం కృషి చేయాలని కోరారు. గాయ పడ్డ కాంట్రాక్ట్ కార్మికుడికి అండగా ఐటీసీ యాజమా న్యం ఉండాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. బత్తుల కిషోర్ తొందరగా కోలుకోవాలని ఆ దేవుడిని వేడుకున్నారు

## గ్రామ పంచాయతీ సిబ్బంది

# చంద్రకళ గుండెపోటుతో మృతి

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండల కేం ద్రానికి చెందిన రేసు చంద్ర కళ గ్రామపంచాయతీలో గ త పది సంవత్సరాలుగా తోటమాలి (స్వీపర్)గా విధు లు నిర్వహిస్తూ సోమవా రం ఉదయం హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెం దింది. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపిం ది. ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనుగందుల నరసింహులు వెంటనే మృతురాలి నివా సానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించారు. అ నంతరం దహన సంస్కారాలకు ఆర్థిక ఇబ్బందులు త లెత్తకుండా మృతురాలి భర్త సురేందర్ చేతికి రూ. 10, 000/- నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సం దర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామపంచాయతీ కో సం సేవలందించిన ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవడం పాలకవర్గ బాధ్యత అని పేర్కొన్నారు. కుటుం బానికి సానుభూతి తెలిపారు. చంద్రకళ గ్రామపం చా యతీ సేవలు మరువలేని మృతదేవం మంగళ వారం రోజున అంత్యక్రియలు. జరుగుతాయి తెలిపారు.

# పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వెటర్నరీ డాక్టర్ ఆర్ వినయ్ కుమార్

వాస్తవం : మాడుగులపల్లి

మండల పరిధిలోని కుక్కడం మరియు చింతలగూడెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశు గణాభి వృద్ధి సంస్థ ప్రాథమిక పశువైద్యశాల మాడుగులపల్లి వారి ఆధ్వర్యంలో తేదీ. 06-01- 2026 మంగళవా రం రోజున ఉదయం 8 గంటల నుండి ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహించబడుతుందని గ్రామంలోని పా డి రైతులు, పశుపోషకులు పశు వైద్య సేవలను మరి యు గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు ప్రత్యేకంగా చికిత్స చేసి మందులు ఇవ్వబడతాయని ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వెటర్నరీ డాక్టర్ ఆర్ వినయ్ కుమార్ తెలిపారు.

# గ్రామ అభివృద్ధికే నా జీవితం అంకితం

సర్పంచ్ గుంటఓదెలు



వాస్తవం : రామడుగు

రామడుగు మండలం వన్నారం గ్రామ సర్పంచ్ గుం ట ఓదెలు ఆధ్వర్యంలోలో ముమ్మరంగా పలు అభివృ ద్ధికి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. కొత్తపల్లి మండల కేంద్రం నుండి వన్నారం గ్రామానికి మధ్య ఉన్న అం తర్గత రహదారికి ఇరువైపులా ఉన్న వంపు చెట్లు ము ళ్ల పొదలను బుల్డోజర్ సహాయంతో తొలగించారు. రహదారులు సురక్షతం గా ఉంటేనే ప్రజలను ప్రమా దాల భారీ నుండి రక్షించవచ్చు అని అయన తెలిపా రు. సంవత్సరాల కల నెరవేర్చినందుకు గ్రామ ప్రజలు సర్పంచ్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బండారి లక్ష్మణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపిపి జవ్వాజీ హరీష్,మాజీ సర్పం చ్ జాడి రాజమల్లు,కారోబార్ గుంట అజయ్, మల్ల య్య,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# రాజన్న ఆలయంలో పేదలకు,భక్తులకు అన్నదానం

## 1719 వ రోజుగా అన్నదానం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ



మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1719వ రోజుగా సోమవారం వేములవాడ రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలుగా కుమారుని పుట్టినరోజు సందర్భంగా ముంబై వాస్తవ్యులు నడిమెట్ల ఎల్లప్ప -భారతి దంపతులు, సోమవారం సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత- సతీష్ దంపతులు ఈదుగు రాజవ్వ జ్ఞాపకార్థం వీరి కుమారుడు,కోడలు ఈదుగు రాజేందర్- మానస దంపతులు, మనుమలు రోహిత్ రుత్విక్‌లు,ఆదిపెల్లి రేణుక జ్ఞాపకార్థం వీరి మనుమలు,మనుమ రాళ్లు అన్నదానానికి విరాళం అందించారు. అబశ్రీశ్రీశాశ్వత దాతలు డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు- స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు,నగుబోతు రవీందర్ -జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ -సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు, కోడళ్లుప్రజ్ఞ -శరత్ చంద్ర దంపతులు, శిరీష -సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, ఫోన్ నెంబర్ 92469 39388 కు సంప్రదించాలని,ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధు మహేష్,పసుల శ్రీధర్, సగ్గు రాహుల్,అన్నం నర్సయ్య,ఈదుగు మానస, ఈదుగు రోహిత్, ఈదుగు రుత్విక్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించిన మాజీ జెడ్పిటిసి



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మోర నిర్మల,ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య.ఈ సందర్భంగా ఘనంగా సన్మానించిన మాజీ జెడ్పిటిసి అంతయ్యకు కృతజ్ఞతలు తెలిపిన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం.కార్యక్రమంలో సర్పంచ్ మోర నిర్మల,ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్లు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## నూతనంగా ఎన్నికైన ఆముల శ్రీనివాస్ సర్పంచ్‌ను సన్మానం

ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు టీచర్ లింగమల్ల జ్యోతి -శంకరయ్య



వాస్తవం : అంతర్గాం

పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామం గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన ఆముల శ్రీనివాసు ను ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫర్ సొసైటీ వ్యవస్థాపకులు టీచర్ లింగమల్ల జ్యోతి- శంకరయ్య సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికవేత్త,ప్రజా సేవకుడుమా తోటి సహోదరుడు నూతనంగా సర్పంచిగా ఎన్నిక కావడం మాకు ఆనందకరమని తెలిపారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాస్ ను శాలువా,పూలమాలతో సన్మానించి రాజ్యాంగ నిర్మిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రంథన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, సామాజిక సేవ వ్యక్త టీచర్ లింగల్ల జ్యోతి- శంకరయ్య,వారి కుటుంబ సభ్యులు,వేముల సురేష్, కుమార్ కందుగుల ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫర్ సొసైటీ కాళేశ్వరం జోన్ యూత్ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా యాస సందీప్



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల ఉప సర్పంచ్ల ఫోరం కమిటీని ఎన్నుకోవడం జరిగిందిఇట్టి కమిటీ తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మరాజం, మండపల్లి సర్పంచ్ గాధగోని సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా తంగళ్ళపల్లి మండలానికి సంబంధించిన ఉపస ర్పంచ్లు 14 మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా ఉంటూ, నలుగురు బిజెపి ఉపసర్పంచ్లు తటస్థంగా ఉండడం వల్ల ఎవరికి పూర్తిస్థాయిలో కోరం లేనందునకొంతమంది బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు పేరు ప్రతిష్టల కోసం ప్రాకులాడుతూ భయ భ్రాంతుల గురిచేస్తూ ప్రస్తుత ఉపసర్పంచ్ ఫోన్లు గుంజుకుని బెదిరిస్తున్న క్రమంలో తర్జనభజనను అనంతరం అధికారికంగా ఈరోజు యాస సందీప్ కుమార్ ని అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా గుడిసెల అనిల్ లింగంపల్లి, ప్రదీప్, ప్రధాన కార్యద ర్శిగా పుట్ట భాను, కార్యదర్శిగా బుర్రక రాజేశం, కోశాధికారిగా సిరిసిల్ల, సురేష్ సాంస్కృతిక కార్యదర్శిగా, కొండ శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా కంకణాల నాగరాజు వేల్పుల సిరిసిల్ల వంశీ భయం తిరుపతి పరిశ్రమ చీమల గారిని నిర్ణయించడం జరిగింది. అనంతరం ఉపసర్పంచ్ పురం అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ గ్రామాల్లో గల ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ సర్పంచుల హక్కులను కాపాడే విధంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని చెప్పి తెలియజేయడం జరిగిందిమండలంలోని సర్పంచ్లు నాయకులు పాల్గొన్నారు. అనంతరం తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ ఉప సర్పంచ్ కమిటీకి సన్మా నం చేయడం జరిగిందిటోనీ మాట్లాడుతూ ప్రజా పాల నలో పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జరిగింది.


# వాలీబాల్ కిట్ అందజేసిన చల్ల రాజేష్

కళ్యాణపురం ఉపసర్పంచ్, మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు.

భద్రాద్రి కొత్త గూడెం : వాస్తవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం, జగ్గారం గద్ద బజార్ యువకులకు వాలీబాల్ కిట్టు అందజేసిన కళ్యాణపురం ఉపసర్పంచ్ మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చల్ల రాజేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరిక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి ఉత్సవానికి దోహదపడతాయని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కృత నిచ్చేయంతో ఈ వాలీబాల్ కిట్టు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపురం వార్డ్ మెంబర్ బానోతు నాగేష్ టిఆర్ఎస్ పార్టీ జగ్గారం నాయకులు కొల్లిపాక నరసింహారావు సోడా వెంకటేశ్వర్లు, వీరయ్య,గుంపెన గోవిందు,సందీప్,శేషు, ప్రేమ్ కుమార్,ఉదయ్,ప్రణయ్,చరణ్,వరుణ్, విహార్,తేజ్ ప్రసాద్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులకు సన్మానం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల ఆర్ఎంపి, పిఎంపి ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో గెలుపొందిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులను చందుర్తి మండల కేంద్రంలో సోమవారం సన్మానించారు. చందుర్తి మండలం అనంతపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ఆర్ఎంపి చిలక బాబు,చందుర్తి మండల కేంద్రంలో ఉప సర్పంచ్ గెలుపొందిన ఆర్ఎంపి బత్తుల క్రాంతి, వార్డు సభ్యులు నేరెళ్ల రాజేందర్, మండలంలోని సీనియర్ వైద్యులు సల్ల నర్సయ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కరీం లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి చందుర్తి మండల అధ్యక్షులు సిరిగిరి కాంతారావు, ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్,ఉపాధ్యక్షులు వాసం నారాయణ,గౌరవ అధ్యక్షులు పత్తిపాక రాజలింగం,ఆర్ఎంపి,పిఎంపి వైద్యులు మహమ్మద్ ఇస్మాయిల్,బొప్ప శంకర్,స్వామి,అజీమ్, పద్మారెడ్డి,మేడిశెట్టి జగన్,సత్యనారాయణ,రాజేశం, గంగరాజు,ప్రభాకర్‌భూమయ్య నిఖిల్,పెద్ది మహేష్, శివ, చిలుక శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

**ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి**


**డిటిఎఫ్ వినతికి ఆది శ్రీనివాస్ సానుకూల స్పందన**

వాస్తవం : వేములవాడ



డెమోక్రటిక్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సరపు 2026 డైరీలు, క్యాలెండర్ లను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నివాసంలో సోమవారం ఆవిష్కరించారు. డిటిఎఫ్ జిల్లా శాఖ తరపున ఆది శ్రీనివాస్ ని కలిసి ఉపాధ్యాయ, విద్యారంగానికి సంబంధించిక్రింది సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. 2010 కి ముందు నియామకం కాబడిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి పూర్తి మినహాయింపు ఇవ్వాలని,ఉపాధ్యాయ ఉద్యోగులకు రావలసిన 6 డిఎ లను వెంటనే మంజూరు చేయాలని, పిఆర్ సి ని వెంటనే అమలు చేయాలని,విద్యా కమిషన్ సూచించిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలని,ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని,పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే మంజూరు చేయాలనిడీఎస్సీ 2008 ద్వారా నియామకం కాపాడిన కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కోర్ట్ తీర్పు ను అనుసరించి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు అవురం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం,జిల్లా పూర్వ అధ్యక్షులు ఐల్నేని రాజేశ్వరరావు,దొంతుల శ్రీహరి,జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్,మంగళగిరి చక్రపాణి, ఆడెపు గణేష్,గుండబోయిన శ్రీనివాస్,నిజానపు పర్శరాములు, పోతు దేవయ్య,గడప రఘుపతిరావు,లక్ష్మనారాయణ, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మెడిచెలిమెల దశరథంగుడిమల్ల సురేష్,మెట్ట మహేష్ వెంగల శ్రీనివాస్,ములుకుంట్ల శ్రీనివాస్,రమేష్,విష్ణు ప్రసాద్, కొప్పు శ్రీధర్,ఈగ శ్రీనివాస్,చంద్రశేఖర్,సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి



**దుగ్యాల ప్రదీప్ కుమార్**

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్లో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజార్ల రాకేష్ అధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంఛార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొనడం జరిగింది. పెద్దపల్లి మున్సిపాలిటీల నాయకు లతో సన్నాహక సమావేశంలో ప్రదీప్ కుమార్ మాట్లా డుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అజేయమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాజకీయాల్లో గెలుపే అంతిమ లక్ష్యమని,సుపరిపాలన,ప్రజలు మెచ్చే పాలన అందించడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ అభ్యర్థుల విజయానికి గెలుపుకోసం కార్యకర్తలు పనిచేయాలన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేస్తే తప్పకుండా విజయం సాధిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు,జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ,పల్లె సదానందం,సీనియర్ నాయకులు ఠాగూర్ రామ్ సింగ్,తంగెడ రాజేశ్వరరావు,కామణి రాజేంద్రప్రసాద్ ,రాజం మహంత కృష్ణ,గుడ్ల సతీష్, పోల్సాని సంపత్ రావు,ఈర్ల శంకర్,కావేటి రాజగోపాల్,మేకల శ్రీనివాస్,ఓల్లే తిరుపతి,కొప్పుల మహేష్, పూరెల్ల రాజేశం,గుడిపాటి సంతోష్ రెడ్డి,ఉప్పు కిరణ్,ఎ ర్రోళ్ల శ్రీకాంత్,పూదరి హరీష్,గాథ సతీష్,బొడ్డుపల్లి కుమార్,బొడ్డుపల్లి సంపత్,ముంజ రాజేందర్,పిట్టల వినయ్,మోసంపల్లి శ్రీధర్,ఫహీం వెంకటకృష్ణ,కుక్క అంజి, మధుకర్,వినోద్,సోడా బాబు,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

**మియాపూర్‌లో బైక్ చోరీలకు పాల్పడుతున్న**

# అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసిన పోలీసులు



వాస్తవం :శేరిలింగంపల్లి

మియాపూర్‌లో బైక్ చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసిన మియాపూర్ స్టేషన్ పోలీసులు నిందితుల వద్ద నుండి 80 లక్షల రూపాయలు విలువచేసే 24 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. టిఎం రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ లే నిందితుల టార్గెట్ మొత్తం నలుగురు ఒక ముఠాగా ఏర్పడి బైక్ చోరీకు పాల్పడుతున్ననిందితులు. నిందితుల్లో ఇద్దరినీ అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులుసాయి కిరణ్(23) లీలా సాయి(21) ను అదుపులోకి తీసుకున్నారు మియాపూర్ పోలీసులు విజయ శివ సాయి ప్రసాద్(25) ప్రస్తుతం అనకాపల్లిలోని పోలీసులు అదుపులో గద్దం ప్రవీణ్ (25)పరారీలో ఉన్నాడు నలుగురు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంకి చెందినవారు. నిందితులపై పలు పోలీస్ స్టేషన్లలో బైక్ చోరి కేసులు నమోదు అయ్యాయని పోలీసులు తెలిపారు.

**డొంగ్లి పంచాయతీ నూతన ఉప సర్పంచ్**

# శివాజీ పటేల్ మృతి

వాస్తవం : మద్నూర్



కామారెడ్డి జిల్లా మద్నూర్, డోంగ్లి ఉమ్మడి మండలం లో డిసెంబర్ 17న సర్పంచ్ ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల్లో డోంగ్లి మండల కేంద్రంలో సర్పంచ్‌గా భార్య రేఖ ఉపసర్పంచ్‌గా భర్త శివాజీ పటేల్ ఎన్నికయ్యారు డిసెంబర్ 22న భార్యాభర్తలు పంచాయతీ పాలక వర్గం సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం చేశారు ప్రమాణ స్వీ కారోత్సవం జరిగి 15 రోజులు గడవక మునిపే ఉప సర్పంచ్ గా ఎన్నికైన శివాజీ పటేల్ రెండు మూడు రో జుల క్రితం బ్రెయిన్ క్యామార్ నొప్పి రావడంతో ఆ యనను చికిత్సల నిమిత్తం హైదరాబాద్కు తరలించగా ఆదివారం రాత్రి ఏడు గంటల తర్వాత మృతిచెందిన ట్లు సమాచారం వచ్చింది ఆయన అంత్యక్రియలు సో మవారం డోంగ్లి మండల కేంద్రంలో జరిగాయి ఆయ న మృతి పట్ల డోంగ్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి ఎన్నికల్లో గ్రామ ప్రజలు కట్టబెట్టగా బా ధ్యతలు చేపట్టి 15 రోజులు కూడా గడవకముందే సర్పంచ్ భర్త గ్రామ ఉప సర్పంచ్ గా మృతి చెందడం గ్రామ ప్రజలను కలతవేసింది ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తి పరిచారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికకు రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి ఆహ్వానం
8074124190
9618616110




మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ**

**రాజన్న సిరిసిల్లజిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బాబు సంబంధితలను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని తెలిపారు.

**అర్ధరాత్రి మద్దెల దరువు**

# ఇసుక ట్రాక్టర్ల మోత



వాస్తవం : ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్

ఎన్టీపీసీ మేడిపల్లి పరిసర ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళ అక్రమంగా ఇసుక తరలింపు యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రభుత్వ అనుమతులు లేకుండా నదీ గర్భం నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ట్రాక్టర్ల మోతతో నిశ్శబ్దం భంగం కావడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు.అక్రమ ఇసుక దందా వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయం నష్టం జరుగుతుండగా, అక్రమ రవాణా మాఫియాకు లాభాలు దక్కుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రాత్రివేళల్లోనే ఈ అక్రమ రవాణా జరుగుతుండటంతో అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా రెవెన్యూ,పోలీస్,మైనింగ్ శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని,బాధ్యులపై కేసులు నమోదు చేయాలని ఎన్టీపీసీ మేడిపల్లి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నేడే జాగృతి జనం బాట

వాస్తవం : సిరిసిల్ల

జాగృతి వ్యవస్థాపక నాయకురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు. మొదటి రోజున నేరెళ్ల బాధితులతో భేటీ, జిల్లా ప్రధాన వైద్యశాల పరిశీలన, కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ సందర్శన, రైతులతో భేటీ,వీర్నపల్లి పోడు భూముల పరిశీలన, రైతులతో భేటీ,ఎల్లారెడ్డిపేట మండల రాజన్నపేట గ్రామంలో జాగృతి లో చేరికలు, మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.




# భూ వివాద విచారణలో విషాదం

**గుండె ఆగిన దళిత రైతు**

**న్యాయం కోసం ఆశగా వచ్చి విగతజీవిగా**

**మారిన వైనం రావులపల్లిలో ఉద్రిక్తత**

వాస్తవం : తుంగతుర్తి

న్యాయం జరుగుతుందన్న ఆశతో అధికారుల ముందుకు వచ్చిన ఓ నిరుపేద రైతు, విచారణ జరుగుతుండగానే కుప్పకూలి మృతి చెందిన హృదయ విదారక సంఘటన సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మృతుడు షెడ్యూల్డ్ కులాల (మాల) వర్గానికి చెందిన సన్నకారు రైతు కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**కుటుంబ సభ్యుల కథనం ప్రకారం..**

రావులపల్లి గ్రామానికి చెందిన జోగునూరి లాజరస్ అనే రైతు, 2007వ సంవత్సరంలో కేతిరెడ్డి విజయసేనారెడ్డి నుండి 11 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. అప్పటి నుండి ఆ భూమి లాజరస్ ఆధీనంలోనే ఉంటూ వ్యవసాయం సాగుతోంది. అయితే, ఇటీవల రైతుకు ఎటువంటి ముందస్తు సమాచారం గానీ, నోటీసులు గానీ ఇవ్వకుండానే.. అందులోని 2 ఎకరాల 20 గుంటల భూమిని విజయసేనారెడ్డి భార్య సౌజన్య దేవి మరియు ఆమె కుమార్తెల పేరిట రెవెన్యూ రికార్డులలో మార్పులు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో తుంగతుర్తి తహసీల్దార్ దయానందం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని రైతు కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

**విచారణ సమయంలోనే..**

తమకు జరిగిన అన్యాయంపై జనవరి 2న తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం రావులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో తుంగతుర్తి సీఐ నరసింహారావు సమక్షంలో విచారణ చేపట్టారు. అధికారులు విచారణ జరుపుతుండగానే, భూమి కోల్పోతున్నామన్న తీవ్ర మనోవేదనకు గురైన లాజరస్, అక్కడికక్కడే గుండెపోటుతో కుప్పకూలిపోయారు. వెంటనే వైద్యం కోసం తరలించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేక పోవడంతో ఆయన మృతి చెందారు.

**బాధితుల ఆందోళన..**

పోలీసుల సమక్షంలోనే రైతు మృతి చెందడంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతదేహాన్ని సౌజన్య దేవి ఇంటి ముందు ఉంచి నిరసన చేపట్టారు. సివిల్ వివాదాల్లో అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం వల్లనే రైతు మృతి చెందారని ఆరోపిస్తూ.. తహసీల్దార్ దయానందం, ఎస్సై క్రాంతి కుమార్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని దళిత సంఘాలు, బాధిత కుటుంబం కోరుతోంది.







# ట్రాఫిక్ రూల్స్,భద్రతపై విద్యార్థులకు అవగాహన

**ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు దూరం,ప్రతి ప్రయాణం సురక్షితం...ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్**

**వాస్తవం, పెద్దపల్లి ఆర్ సీ**



రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో రంగంపల్లి లోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో "అరైవ్ అలైవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్,రోడ్డు భద్రత, సేఫ్టీ చర్యలు, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్,రాంగ్ రూట్, ట్రిపుల్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం అని,హెల్మెట్,సీట్‌బెల్ట్ తప్పనిసరి వినియోగం,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై స్పష్టంగా అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించవచ్చని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని,వాటిని తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసి రోడ్డు భద్రతకు తోడ్పడాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టం తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు. సురక్షిత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రతి ఒక్కరూ తమ గమ్యానికి సురక్షితంగా చేరుకోవచ్చని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సీఐ అనిల్, ఎస్ ఐ రవీందర్, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మ లు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**యూత్ కాంగ్రెస్ నేత న్యాత నవీన్**

**వాస్తవం : వేములవాడ**



రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో 2026ఉ27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు నేత నవీన్ గారు తెలిపారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ..అర్హత కలిగిన విద్యార్థులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గురుకుల ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ జనవరి 21 వరకు కొనసాగుతుందని,అలాగే ఫిబ్రవరి 21వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు వసతి,భోజనం పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని పేర్కొన్నారు.ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా ఫోటో,ఆధార్ కార్డ్,కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, చదువు ధ్రువీకరణ, అవసరమైన సర్టిఫిట్లు తీసుకొని తమకు దగ్గరలో ఉన్న మీ సేవ కేంద్రానికి గాని, లేదా ఆన్‌లైన్ కేంద్రానికి గాని వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.గడువు ముగిసేలోగా దరఖాస్తు పూర్తి చేసి, ఫిబ్రవరి 21న జరిగే ప్రవేశ పరీక్షకు సిద్ధంగా ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ విలువైన అవకాశాన్ని ప్రతి విద్యార్థి తప్పకుండా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్ డ్ బాండ్ అందజేత

**రూ.2,50,000 విలువైన బాండ్ ను అందించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ప్రభుత్వం ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్ డ్ బాండ్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.జిల్లాలోని ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన జక్కుల ప్రియాంక కులాంతర వివాహం చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహక కోసం ఎస్సీ సంక్షమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షమ శాఖ నుంచి మంజూరైన రూ. 2,50,000 విలువైన ఫిక్స్ డ్ బాండ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో సోమవారం జక్కుల ప్రియాంకకు జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. జిల్లాలో ఇప్పటి దాకా 180 దరఖాస్తులు రాగా, 57 మందికి రూ. 1 కోటి 42 లక్షల 60 వేలు పంపిణీ చేశామని, మరో 11 మందికి త్వరలోనే ప్రోత్సాహక ఫిక్స్ డ్ బాండ్లను పంపిణీ చేస్తామని, మిగతా వారికి ఎస్సీ కమిషనర్ నుంచి మంజూరైన తర్వాత ఇస్తామని జిల్లా ఎస్సీ సంక్షమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నూరు జూనియర్ సివిల్ జడ్జిని**

## మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**



సాయి తేజ వర్మ సెక్యూరిటీ సర్వీసెస్ మ్యాన్ పవర్ ఏజెన్సీనిర్వాహకులు బోళ్ళ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వహిస్తున్న భద్రతా సేవలు, మ్యాన్ పవర్ నిర్వహణ విధానాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. జడ్జి సంస్థ చేపడుతున్న సేవలను ప్రశంసిస్తూ, నాణ్యమైన సేవలు అందిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ మర్యాదపూర్వక భేటీ సానుకూల వాతావరణంలో సాగింది.

**కాటారం కేజీబీవీలో ముందస్తు**

# సంక్రాంతి వేడుకలు



**వాస్తవం : కాటారం**

కాటారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగానిర్వహించడం జరిగింది. రంగవల్లులు,భోగిమంటలు, భోగిపళ్లు, హరిదాసులు,బసవన్నలు,గొబ్బెమ్మలు,సకినాలు, గాలిపటాలు ఎగురవేయడం వంటి కార్యక్రమాలతో సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీతతో పాటు విజయ,స్వప్న,రాజమణి, శిరీష,మౌనిక,అరుణ,మణిమాల,రాజేశ్వరి,లక్ష్మి,నళిని, కవిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘోర రోడ్డు ప్రమాదం

**ప్రమాదంలో హోంగార్డ్ మృతి**



**వాస్తవం : సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలోని క్రషర్ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటిల్లింది. ద్విచక్ర వాహనం కారు ఢీకొన్న ఘటనలో పల్టీలు కొట్టింది. ద్విచక్ర వాహనం పై ఉన్న హోంగార్డు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సహాయంతో అంబులెన్స్ తో ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకుని పోలీసులు సేకరిస్తున్నారు.

**నర్మల గురుకుల విద్యాసంస్థల్లో**

## ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రిన్సిపల్ సృజన**



**వాస్తవం : గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల గురుకుల విద్య సంస్థ ప్రవేశానికి నిర్వహించనున్న పరీక్ష కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నర్మల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సృజన సోమవారం రోజున పత్రిక ప్రకటనలో తెలిపారు. 2026- 2027 విద్యా సంవత్సరంలో ఐదో తరగతిలో నూతన ప్రవేశానికి అలాగే ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి వచ్చే నెల ఫిబ్రవరి 22వ తేదీన ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రవేశ పరీక్ష కోసం ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు తీసుకోవచ్చని ప్రిన్సిపల్ సృజన తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు కావలసిన సర్టిఫిట్లు కుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డు నెంబర్, పుట్టిన తేదీ సర్టిఫిట్, ఫోటోలు కావాలి. ఇవన్నీ మీసేవ లో అప్లై చేసుకోవాలని తెలిపారు.

# చాకలి ఐలమ్మ విగ్రహా నిర్మాణానికి అడ్డంకులు

**దొంగ పట్టా దారులకు వత్తాసు పలుకుతున్న అధికారులు**

**విగ్రహ నిర్మాణం చేసి తీరుతాం రజక సంఘం అధ్యక్షుడు పులిమామిడి సోమన్న**

**వాస్తవం : తిరుమలగిరి.**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం నిర్మాణానికి అధికారులు అడ్డుపడుతున్నారని తిరుమలగిరి మండల రజక సంఘం అధ్యక్షులు పులిమామిడి సోమన్న అన్నారు. గతంలో తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని సర్వే నెంబర్ 495 లో ప్రభుత్వ భూమిని రజకులకు కేటాయించి దోబీ ఘాటు నిర్మాణం చేసుకోవాలని సూచించిదని, అట్టి భూమిలో రజకులు బాయి తొవ్వించుకొని, బోరు వేసుకొని దోబి ఘాట్ నిర్మించుకొని అందులో చాకలి వృత్తి అయిన బట్టలు ఉతికే పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. మా రజకుల భూమిపై కన్నేసిన కొంతమంది భూ కబ్జాదారులు వచ్చి అది మా పట్టా భూమి అంటూ మాపై తప్పుడు కేసులు పెడ్తున్నారన్నారు. అందుకు అధికారులు కూడా సహకరించడం మా హక్కులను కలరాయడమే అని మండిపడ్డారు. ఇట్టి విషయం పైన గతంలోనే రజక సంఘం సభ్యులందరు అందరూ కలిసి స్థానిక ఎమ్మార్వోకు, మండల సర్వేయరుకు, జిల్లా సర్వేర్ కు అప్పీలు చేయగా వాళ్ళు వచ్చి సర్వే చేసి ఇది ప్రభుత్వ భూమి అని, ఇది దోబిఘాట్ భూమి అని తేల్చినట్టు తెలిపారు. ఇట్టి భూమి చుట్టూ అధికారుల సమక్షంలోనే ఫెన్సింగ్ కనీలు నాటుకొని అక్కడ మోడ్రన్ దోబీ ఘాటు ఏర్పాటు చేసుకుంటున్న క్రమంలో రజకులు, వివిధ సామాజిక కులాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భూ పోరాట స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటుండగా దాన్ని కొంతమంది భూ అక్రమ భూ కబ్జాదారులు కన్నెర్ర చేసుకొని పోలీస్ డిపార్ట్మెంట్ తో కలిసి మా పై అక్రమ కేసులు పెడతామంటూ బెదిరిస్తు విగ్రహ నిర్మాణాన్ని ఆపే కుట్రలు చేస్తున్నారన్నారు. పోలీసులు కూడా అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. ఇది మా రజకుల ఆత్మగౌరవ సమస్యగా భావిస్తున్నామన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఆఖరికి మూకుమ్మడి అరెస్టు కైనా సిద్ధమని, అవసరమైతే మా రజకుల ఆత్మగౌరవం కోసం ఆమర నిరాహార దీక్ష చేయుటకైనా సిద్ధమని హెచ్చరించారు. ఏది ఏమైనా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సామాజిక ప్రజా సంఘాలు అందరూ కలిసి మద్దతునిచ్చి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటుకు సహకరించాలని కోరారు. చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు సహకరిస్తున్న సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న, బి ఆర్ ఎస్ జిల్లా



కందుకూరి ప్రవీణ్, మన ఆలోచన సాధన సమితి నాయకులు గిలకత్తుల రాము, మైనార్టీ సంఘం నాయకులు ఎండి కాసిం, సంఘపాక రవి, ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి నలుగురి రమేష్, వివిధ సామాజిక ఉద్యమ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల గౌరవ అధ్యక్షులు పులిమామిడి మల్లయ్య, కార్యదర్శి పులిమామిడి బిక్షం, ఆమనగంటి నరసయ్య, యాదగిరి, సోమయ్య పులిమామిడి వీరయ్య, నరేష్, ఆమనగంటి లక్ష్మయ్య, పులిమామిడి నాగరాజు, పులిమామిడి యాకన్న, అమనగంటి వెంకటేష్, దామెర నరేష్, ఆమనగంటి సత్యం, పులిమామిడి పరశురాములు, వడ్లకొండ గంగాధర్, సులుగునూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఒక వార్డు ఓట్లు వేరే వార్డుల్లోకి వెళ్లాయి

**మున్సిపల్ సమావేశంలో ఆరోపణ**

**వాస్తవం : ఆందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులలోని ఓట్లు వేరే వార్డులలోకి వెళ్లిపోయాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ సమావేశంలో ఆరోపించారు. సోమవారం అం దో లు జోగిపేట మున్సిపల్ ఆల్ పార్టీ సమావేశం కమిషనర్ రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అన్ని పార్టీల నాయకులు హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మా వార్డులోని ఓట్లు వేరే వార్డులో నమోదయ్యాయని ఆరోపించడంతో మున్సిపల్ కమిషనర్, అధికారులు, స్పందించి అట్టి దానిపై మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న ఓట్లు మళ్లీ వస్తాయని వారు సూచించారు. ఇట్టి దరఖాస్తులను తొందరగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ, అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 20 వార్డులకు గాను 16 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని ఇంకా ఓట్లు పెరిగితే ఇంకా పోలింగ్ స్టేషన్లు పెంచుతామని తెలిపారు. అలాగే ఆయా వార్డులకు దగ్గరలోని పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. దానికి అధికారులు ఇప్పటికే దగ్గరలోని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు బిక్షపతి, శ్రీకాంత్, లక్ష్మనారాయణ, ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్ నుండి పట్లోళ్ల ప్రవీణ్ కుమార్ ,డాకూరి వెంకటేష్,నాని,శరత్ కుమార్ టిఆర్ఎస్ నుండి చేపల వెంకటేశం,సార శ్రీధర్,ఎండి ఫైసల్,బిజెపి నుండి వెంకటరమణ,సుమన్,గాజుల అనిల్, తదితరులు పాల్గొన్నారు.



**వినతి పత్రం సమర్పించిన**

# కార్పొరేటర్ వెల్దండ

**వెంకటేష్**

**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఖైరతాబాద్ నియోజకవర్గం, జూబ్లీహిల్స్ డివిజన్ పరిధి లోని ఇంద్ర నగర్ స్టేజ్ గల్లీ నుంచి పోచమ్మ ఆలయం వరకు, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్5, ఫిల్మ్ నగర్ లోని పద్మాలయ



అంబేద్కర్ నగర్, వినాయక నగర్ మెయిన్ రోడ్ ప్రాంతాల్లోతీవ్రంగా ఎదురవుతు న్న సివరేజ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, నూతన సివరేజ్ పైప్ లైన్లు ఏర్పాటు చేయాలని కోరు తూ,జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటే ష్ ఎస్.ఆర్.నగర్ జలమండలి కార్యాలయంలో జన రల్ మేనేజర్ ప్రభాకర్ రావు,మేనేజర్ రాంబాబు ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

# వెనిజులా పై అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఖండిద్దాం

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

వెనిజులా పై అమెరికా అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో ను అతని భార్యను అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ గజ్వేల్ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ... వెనిజులపై అమెరికా అక్రమంగా బాంబు దాడులు చేసి అధ్యక్షుడు నికోలస్ ఆయన భార్యను కిడ్నాప్ చేయడాన్ని ఉగ్రవాద చర్య అన్నారు అమెరికా అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి దాడి చేయడం దారుణం అన్నారు. వెనిజులా మరకద్రవ్యాల సరఫరా చేస్తుందని కుంటి సాకు చెప్పి వెనిజులలో ఉన్న అత్యంత సారవంతమైన చమురు వనరులను ఆక్రమించుకోవడానికి గత 20 సంవత్సరాలుగా అమెరికా ప్రయత్నం చేస్తున్నదని అందులో భాగమే ఈ ఉగ్ర దాడి అన్నారు. ఇలా అగ్ర రాజ్యాలు దాడులు చేసుకుంటూ పోతే ప్రపంచంలో తీవ్ర అశాంతి నెలకొంటదని అన్నారు. ఈ దాడులను ప్రపంచమంతా ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్, రంగారెడ్డి, అమ్ముల బాల



నరసయ్య, నాయకులు మొగుళ్ళ రాజు, కొమ్ము స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, వెంకట్రావు, మనోజ్ కుమార్, రాజులు, రమేష్, కార్మికులు పాల్గొన్నారు.

### లీమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం గజ్వేల్ కే గర్వకారణం

**విజేతలు రామకృష్ణ, రఘురాంను ఘనంగా సన్మానించిన ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

కరాటే పోటీలో లీమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన విజేతలు రామకృష్ణ, రఘురాం గజ్వేల్ కే గర్వకారణం అని వారి సేవను కొనియాడి సోమవారం నాడు సీఎం క్యాంప్ ఆఫీసులో మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి విజేతలను ఘనంగా సన్మానించి బంగారు పతకం, ప్రశంశ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటేలో కఠోర దీక్షతో చేశారు కాబట్టే ఈరోజు లీమ్కా బుక్ ఆఫ్ రికార్డ్లో స్థానం సంపాదించడం అభినందనీయం అన్నారు. 30 నిమిషాల్లో 600కిక్ కొట్టి ప్రపంచం రికార్డ్ ను రామకృష్ణ, రఘురాంలు సొంతం చేసుకోవడం మన గజ్వేల్ కే గర్వకారణం అన్నారు. లీమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ విజేతల తండ్రి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును కూడా ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ దూలం కృష్ణ పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలను పరిష్కరించాలని వినతి

వాస్తవం : రాజేంద్రనగర్



స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిప్యూటీ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. నార్సింగ్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కృష్ణమోహన్ రెడ్డిని సోమవారం మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మణికొండ, నెక్నాంపూర్ డివిజన్లో నెలకొన్న పరిష్కారం కానీ పలు సమస్యలను లిఖిత పూర్వకంగా తెలుపుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... ముఖ్యంగా పైప్ లైన్ రోడ్, ఆంధ్ర బ్యాంక్ జంక్షన్, హరివిల్లు మర్రిచెట్టు రోడ్లలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు నెలకొన్నాయన్నారు. కనీసం ఎలక్ట్రికల్ పోల్స్ ని, అడ్డుగా ఉన్న అక్రమణాలని తొలగించకపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. పుప్పాలగూడ స్మశాన వాటికకు రహదారి లేక ప్రజలు నరకయాతన పడుతున్నారని తెలిపారు. పుప్పాలగూడ పాత పంచాయతీ ఆఫీస్ పక్కన నిర్మితమవుతున్న భవనానికి అంబేద్కర్ భవనంగా పేరు పెట్టాలని అధికారులను కోరారు. బుల్కాపూర్ నాలాపై ఉన్న ఆక్రమణలను తొలగించి పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. మణికొండ, నెక్నాంపూర్ లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. దోమల బెడద తో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. వీధి శునకాలను హైకోర్టు సూచనల మేరకు షెల్టర్ హోమ్స్ కు తరలింపు పై దృష్టి సారించాలని కోరుతూ డిసి కి వినతి పత్రం అందజేశామని తెలిపారు. సానుకులంగా స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, సుమనళిని, రమేష్, బిందు తది తరులు పాల్గొన్నారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి

ఆహ్వానం

8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం, జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు

Manasani Krishna Reddy